




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 61 | శనివారం 29 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 61 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 29 SATURDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00


## తీవ్ర విషాదం... భూకంపం తీవ్రతకు కుప్పకూలిన వెయ్యి పడకల ఆసుపత్రి



న్యూఢిల్లీ : భారీ భూకంపం మయన్మార్, థాయ్ లాండ్ లను వణికించింది. భూకంప తీవ్రతకు ఎన్నో భవంతులు కుప్పకూలిపోయాయి. శిథిలాల కింద ఎంత మంది ప్రాణాలు కోల్పోయారో అంచనా వేయలేని పరిస్థితి ఉంది. మరోవైపు మయన్మార్ రాజధాని నేపిడాలో వెయ్యి పడకల ఆసుపత్రి కుప్పకూలింది. ఎక్కువ ప్రాణ నష్టం, అత్యధికంగా క్షతగాత్రులు ఇక్కడే ఉంటారని భావిస్తున్నారు. ఈ ఆసుపత్రిని కొత్తగా నిర్మించారు. ఇంకా పేరు కూడా పెట్టలేదు. ఆసుపత్రి శిథిలాల్లో తమ ఆత్మీయుల కోసం ఎంతో మంది గాలిస్తున్నారు. ఈ ప్రాంతంలో తీవ్ర ఆందోళన నెలకొంది.థాయ్ లాండ్, మయన్మార్ తో పాటు ఇండియా, చైనా, బంగ్లాదేశ్, వియత్నాం సహా పలు తూర్పు ఆసియా దేశాల్లో ప్రకంపనలు వచ్చాయి. 7.7, 6.4, 4.9 తీవ్రతతో మూడు భూకంపాలు వచ్చాయి. మయన్మార్ లోని మాండలేలో మసీదు కూలి దాదాపు 20 మంది ప్రాణాలు కోల్పోయారు. టవుంగూలో పునరావాస కేంద్రం కుప్పకూలి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. రెండు దేశాల్లో సహాయక కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. భారీ సంఖ్యలో ప్రాణనష్టం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. శిథిలాలు తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి.

## హిందూ ధర్మం పంచాంగం ఆవిష్కరించిన టీటీడీ చైర్మన్

**తిరుమల,:** హిందూ ధర్మం ఛానెల్ రూపొందించిన శ్రీ విశ్వవసు నామ సంవత్సర పంచాంగాన్ని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు తిరుమలలోని శ్రీ పెద్ద జీయర్ మఠంలో శ్రీ పెద్ద జీయర్ స్వామితో కలిసి ఆవిష్కరించారు. పంచాంగంలోని విశేషాలను చైర్మన్ పెద్ద జీయర్ స్వామికి వివరించారు. ఈ సందర్భంగా మఠంలోని మందిరంలో పంచాంగాలకు పూజలు నిర్వహించి చైర్మన్ ను పెద్ద జీయర్ స్వామి పట్టు వస్త్రంతో సత్కరించి ఆశీర్వాదం అందజేశారు.



## ఇది పూజారి ఇచ్చిన రింగ్ కాదమ్మా!: సీఎం చంద్రబాబు



అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ మద్రాస్ ఐఐటీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఐటీ విద్యార్థిని సృజన... సీఎం చంద్రబాబును ఓ ప్రశ్న అడిగింది. తాను తెలంగాణలోని కరీంనగర్ కు చెందిన అమ్మాయినని పరిచయం చేసుకున్న సృజన... ప్రతి ఇంట్లో టెక్నాలజీ డెవలప్ అవ్వాలి, ప్రతి ఒక్కరూ ఏఐ, ఎంఎల్ (మెషీన్ లెర్నింగ్) నేర్చుకోవాలి అన్నారు కదా... ఏఐ, తదితర టెక్నాలజీలను మరింత అభివృద్ధి పరిచేందుకు విద్యావ్యవస్థను ఎలా ముందుకు తీసుకెళ్లాలనుకుంటున్నారు? అటువంటి విద్యా వ్యవస్థల్లో ఐఐటీలను ఎలా భాగస్వాములను చేస్తారు? అని ప్రశ్నించింది. అందుకు చంద్రబాబు బదులిచ్చారు. నువ్వు ఎప్పుడు పుట్టావమ్మా అని అ అమ్మాయిని అడిగారు. ఆ అమ్మాయి 1997లో సర్ అని వెల్లడించింది. అయితే నువ్వు పుట్టడానికి రెండేళ్ల ముందే సీఎంను అయ్యాను.... నీది ఏ జిల్లా అని అడిగారు. కరీంనగర్ అని ఆ విద్యార్థిని వెల్లడించింది. అక్కడ్నించి చంద్రబాబు తన ప్రసంగం కొనసాగించారు. "నువ్వు హైదరాబాద్ ను చూసి ఉంటావు... ఎంత డెవలప్ అయిందో తెలుసు కదా. ఎవరికైనా సరే ఆలోచనలు అనేవి ఉండాలి... వాటిని ఆచరణలో పెట్టాలి. భవిష్యత్ అంతా క్వాంటమ్ కంప్యూటింగ్ రంగానిదే. ఐటీ గురించి పెద్దగా ఎవరికీ తెలియని రోజుల్లో నేను ఐటీ గురించి మాట్లాడాను. ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటింగ్ అంటే చాలామందికి తెలియదు. ప్రస్తుతం భారతదేశంలో 68 శాతం మంది ఏఐని ఉపయోగిస్తున్నారు. అంతెందుకు... హైదరాబాద్ ను ఎవరు డెవలప్ చేశారు? అని గూగుల్ అంకుల్ ని అడగండి... ఏఐ సాయంతో సమాధానం వస్తుంది. చాలామంది తెలిసో, తెలియకో ఏఐని వినియోగిస్తుంటారు. రియల్ డేటా ఉండాలే కానీ ఏదైనా సాధ్యమే. ఇప్పుడన్నీ సెన్సార్ల సాయంతో అనేక పనులు చక్కబెడుతున్నాం. శరీరంలో గ్లూకోజ్ శాతం ఎంత ఉందో కూడా సెన్సార్లు చెప్పేస్తాయి. దాన్నిబట్టి మనం ఆహారం తీసుకుంటే సరిపోతుంది. నా చేతి వేలికి ఉన్న రింగ్ చూడండి... ఇది ఏ పూజారి ఇచ్చిన ఉంగరమో కాదు... ఏ మూఢ నమ్మకాలతో ధరించిన వస్తువో కాదు. ఇదొక మానిటరింగ్ డివైస్. ఉదయం లేవగానే నా శరీరం సంసిద్ధతను ఈ రింగ్ చెప్పేస్తుంది. స్లీప్ స్కోర్, హార్ట్ బీట్... ఇలా అనేక అంశాలను ఈ రింగ్ వెల్లడిస్తుంది. దాన్ని బట్టి నేను నడుచుకుంటాను" అని వివరించారు.

## నామినేటెడ్ పదవుల మూడో లిస్టు విడుదల



అమరావతి: ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర కొనసాగుతోంది. చాలా రోజులుగా ఈ జాబితా కోసం కూటమి లోని మూడు పార్టీల నేతలు వేచి చూస్తున్నారు. సుదీర్ఘ కసరత్తు తరువాత ఈ రోజు మూడో జాబితా ను ప్రకటించారు. ఈ జాబితాలో మార్కెట్ కమిటీలతో పాటుగా రాష్ట్ర స్థాయి కార్పోరేషన్లు.. ఆలయ పాలక వర్గాలకు నియామకాలు జరుగుతాయని అంచనా వేసారు. కాగా, ఈ జాబితాలో 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. తాజా నిర్ణయంతో.. 705 పదవులు భర్తీ చేసినట్లు కూటమి నేతలు వెల్లడించారు.

**మూడో జాబితాలో :** కూటమి ప్రభుత్వం మూడో విడత నామినేటెడ్ పదవుల జాబితా ప్రకటించింది. 47 మార్కెట్ కమిటీల కు ఛైర్మెన్లను ప్రకటించారు. 47 మార్కెట్ కమిటీలకు గాను మొత్తంగా సభ్యు లతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేసా రు. అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి తుది ఎంపిక చేసినట్లు నేతలు వెల్లడించారు. ప్రకటి ంచిన 47 ఏఎంసి ఛైర్మెన్ల పదవుల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మెన్లను ప్రకటిస్తామని స్పష్టం చేసారు. తొలుత ఈ మూడో జాబితాలో దాదాపు 60 వ్యవసాయ మార్కెట్ కమిటీ లతో పాటుగా మరో 60 కీలక కార్పోరేషన్లు .. 21 ఆలయ పాలకవర్గాలకు నియామకాలు పూర్తి చేయాలని భావించారు. కానీ, 47 మార్కెట్ కమిటీలకే పరిమితం చేసారు.

**ఛైర్మన్ పదవుల కోసం :** నామినేటెడ్ పదవుల కోసం కేవలం టీడీపీ నుంచి 60 వేల దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటికే నామినేటెడ్ పోస్టుల భర్తీ పైన పవన్, పురందేశ్వరి తో చంద్రబాబు చర్చించారు. గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. 20 కార్పొరేషన్ల ఛైర్మన్లతో పాటు మొత్తం 99 మందితో తొలి జాబితాను అప్పట్లో విడుదల చేశారు. రెండో విడత భర్తీ ప్రక్రియ నవంబరులో జరిగింది. 59 మందితో రెండో జాబితా విడుదలైంది. తొలి, రెండో విడతల్లో సుమారు 150 మంది నేతలకు పదవులు ఖరారు చేసారు. ఇక.. ఇప్పుడు మూడో విడత నామినేటెడ్ పదవుల భర్తీ కోసం నాలుగు నెలలుగా కసరత్తు చేసారు. మూడు పార్టీలకు ప్రాధాన్యత - సామాజిక, ప్రాంతీయ సమీకరణాలను పరిగణలోకి తీసుకొని జాబితా ప్రకటించారు.

**పెరుగుతున్న ఉత్కంఠ :** టీడీపీతో పాటుగా కూటమిలోని మిగిలిన రెండు పార్టీల నుంచి పలువురు నేతలు నామి నేటెడ్ పోస్టులు ఆశిస్తున్నా రు. దీంతో, కసరత్తు విష యంలో ఆచి తూచి నిర్ణయం తీసుకుంటున్నారు. టీడీపీ నుంచి ఎమ్మెల్యే సీట్ల త్యాగం చేసిన వారు రాష్ట్ర స్థాయి పదవులు ఆశిస్తున్నారు. ఎమ్మెల్సీ పదవుల పై హామీ పొంది దక్కని వారు సైతం రాష్ట్ర స్థాయి ఛైర్మన్ల రేసులో ఉన్నారు. అందులో జనసేన, బీజేపీ నుంచి పోటీ పెరుగుతోంది. దీంతో, ముందుగా మార్కెట్ కమిటీలను ప్రకటించి.. రాష్ట్ర స్థాయి పదవుల పైన మలి విడతలో ఖ రారు చేయాలని నిర్ణయించారు. దీంతో.. మిగిలిన పో స్టులపై మరి కొద్ది రోజుల్లోనే నిర్ణయం ఉంటుందని చె బుతున్నారు. తాజాగా మార్కెట్ కమిటీల కే పరిమితం కా వటంతో.. పోస్టులుఆశిస్తున్నవారిలోఉత్కంఠ పెరిగిపోతోంది.

## వైసీపీ కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్: జగన్



అమరావతి: రాష్ట్రంలో వివిధ చోట్ల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థులు వీరోచితంగా పోరాడి గెలిచారంటూ వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేశారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఎలాంటి బలం లేకపోయినా, చంద్రబాబు అహంకారాన్ని చూపి, పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసినా... కేసులు పెట్టినా, ఆస్తులు ధ్వంసం చేస్తామని, బంధువుల ఉద్యోగాలు తీసేస్తామని, జీవనోపాధి దెబ్బతీస్తామని భయపెట్టినా వైసీపీ కార్యకర్తలు వెనుకంజ వేయలేదని కొనియాడారు. ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా, వాటన్నింటినీ బేఖాతరు చేస్తూ మన పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ధైర్యంగా నిలబడి వైసీపీ అభ్యర్థులను గెలిపించుకున్నారని ప్రశంసించారు. "విలువలకు, విశ్వసనీ యతకు పట్టం కడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన వైసీపీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులను చూసి గర్వపడుతున్నాను. కష్టసమయంలో వీళ్లు చూపించిన ధైర్యం పార్టీకి మరింత ఉత్తేజాన్ని ఇచ్చింది. ఈ ఎన్నికలను సమన్వయపరుస్తూ విజయానికి బాటలు వేసిన వివిధ నియోజకవర్గాల ఇన్చార్జిలు, జిల్లా అధ్యక్షులు, ప్రాంతీయ సమన్వ యకర్తలు, పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది అందరినీ అభినందిస్తున్నాను. వైసీపీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎల్లప్పుడూ వెన్నెముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్" అంటూ జగన్ పేర్కొన్నారు.

## మిర్చి రైతులకు అండగా ఉంటాం



**అమరావతి,:** మిర్చి రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం అన్నారు మంత్రి అచ్చెన్నాయుడు. శుక్రవారం సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు, బ్యాంకర్లు, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యాలతో వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్, మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ తదితరులు పాల్గొన్నారు. సమావేశం ముఖ్యాంశాలు మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాలని, మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏవైనా వ్యవసాయ ఉత్పత్తులు ఏ రాష్ట్రంలో పండించిన వేరే రాష్ట్రాలలో అమ్ముకోవచ్చని కానీ రైతు మాత్రమే అమ్ముకోవడానికి అవకాశం ఉంటది తప్ప మధ్యవర్తులుగాని ట్రేడర్స్ గాని అమ్మడానికి అవకాశంలేదు. రైతుల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల ట్రేడర్స్ నుంచి గుంటూరు మిర్చి యార్డుకు వస్తున్న సరకుపై చర్యలు తీసుకోవాలని సూచించారు. బయట రాష్ట్రాల నుండి ఎక్కువ మొత్తంలో మిర్చి సరుకు రావడంవలన ఇక్కడ రైతులు పండించే పంటకు సరైన ధర రావట్లేదనేటి వంటి వాదనకూడా ఎక్కువగా ఉంది. కావున బయట రాష్ట్రాలనుండి మిర్చి పంట ఎవ్వరైనా తెచ్చి అమ్ముకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ అది కేవలం రైతులకు మాత్రమే అవకాశం ఉందిగాని ఈ రాష్ట్రానికి సంబంధించిన మధ్యవర్తులు గాని, ట్రేడర్స్ గాని సేకరించినటివంటి మిర్చి పంటను ఇక్కడ అమ్మడానికి అవకాశం లేదు. రైతులు వేరే రాష్ట్రం నుండి ఈ రాష్ట్రానికి పంటను తెచ్చుకోవడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. కానీ ముఖ్యంగా కర్ణాటక రాష్ట్రం నుండి గుంటూరు మిర్చి యార్డు లో పంటని తెచ్చి అమ్ముకోవాలంటే మాత్రం దానిపై ప్రత్యేక ధ్రుష్టి పెట్టి వాటిని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు.

## నాగబాబుకు మంత్రి పదవిపై చంద్రబాబు మరో ట్విస్ట్..?



అమరావతి: ఏపీలో జనసేన ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు ఉగాదికి మంత్రి కాబోతున్నారంటూ గత కొంతకాలంగా తీవ్ర స్థాయిలో ప్రచారం జరుగుతోంది. అనుకున్నట్లుగానే ప్రభుత్వం ఆయనకు తాజాగా ఎమ్మెల్సీని కూడా చేసింది. దీంతో ఇక మంత్రి పదవి ఇవ్వడమే తరువాయి అనుకుంటున్న సమయంలో చంద్రబాబు ట్విస్ట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో నాగబాబును కేబినెట్లోకి తీసుకునే కార్యక్రమం కాస్తా మరోసారి వాయిదా పడిందట. జనసేనలో కీలక నేతగా ఉన్న నాగబాబును తన కేబినెట్లోకి తీసుకోబోతున్నట్లు సీఎం చంద్రబాబు చాలా కాలం క్రితమే ప్రకటన విడుదల చేశారు. దీంతో నాగబాబును ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత తప్పకుండా కేబినెట్లోకి తీసుకుని మంత్రి పదవి ఇస్తారని అంతా భావించారు. కానీ అలా జరగడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసిన నాగబాబు ఎమ్మెల్సీ అయిపోయినా మంత్రి పదవి ఇచ్చే విషయంలో మాత్రం ఓ అడ్డంకి ఎదురైనట్లు తెలుస్తోంది.సీఎం చంద్రబా బు ఈ ఉగాదికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బావిస్తున్న పీ4 కార్యక్రమాన్ని ప్రారంభిం చబోతున్నారు. అదే సమయంలో నాగబాబుకు మంత్రి పదవి ఇస్తే దీని ప్రభావంతో దానిపై ఫోకస్ అంతా పోతుందని కొందరు ఆయనకు సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకునే కార్యక్రమాన్ని స్వల్ప గడువుతో వాయిదా వేసినట్లు చెబుతున్నారు. అయితే నాగబాబును మంత్రిని చేసే విషయంలో మాత్రం చంద్రబాబు వెనక్కి తగ్గే అవకాశాలు లేవని సమాచారం. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కూడా సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# బ్లూఫ్లాగ్ బీచ్ గా సూర్యలంక బీచ్ ను రూపాంతరం చెందిస్తామన్న మంత్రి దుర్గేష్



## సూర్యలంక బీచ్ లో పర్యావరణాన్ని కాపాడుతూనే పర్యాటకానికి పెద్దపీట

## చీరాల, బాపట్ల మధ్యలో టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 28: కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ స్కీం 2.0 ద్వారా మంజూరైన రూ.97.52 కోట్ల నిధులతో సూర్యలంక బీచ్ లో అధునాతన సదుపాయాలు కల్పించి, మరింత సుందరంగా తీర్చిదిద్ది బ్లూఫ్లాగ్ బీచ్ గా రూపాంతరం చెందించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా నియోజకవర్గం లోనిఅడివి గ్రామంలో వి వాటర్స్ వాటర్ పార్క్ ను ప్రారంభించడానికి విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ కు స్థానిక శాసనసభ్యులు వేగేశ్న నరేంద్రవర్మ, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనతరం వి వాటర్స్ వాటర్ పార్క్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇప్పటికే పీపీపీ విధానంలో పెట్టుబడులకు పలువురు ఇన్వెస్టర్లకు ఆహ్వానం



పలికామన్నారు. అందులో భాగంగా నేడు వి రిసార్ట్ పేరుతో బాపట్లలో అధునాతనమైన రిసార్ట్ నిర్మించి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వాటర్ స్పోర్ట్స్ ప్రవేశపెట్టి, భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేసి పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నందుకు అధినేత సందీప్ ను మంత్రి దుర్గేష్ అభినందించారు. చాలా మంది రిసార్ట్ ఏర్పాటుకే పరిమితం అవుతారు కానీ ఇలాంటి యాక్టివిటీస్ ప్రవేశపెట్టడం అరుదు అన్నారు. ఒక రోజు కుటుంబం అంతా సంతోషంగా గడిపేలా వసతులు కల్పించడం బాగుందన్నారు. పీపీపీ విధానంలో వి



రిసార్ట్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అద్భుతమైన ప్రకృతి రమణీయత కలిగిన బాపట్ల ప్రాంతంలో వి రిసార్ట్ ఏర్పాటు చేయడంతో మరింత శోభ చేకూరిందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చే పర్యాటకులు ఈ రిసార్ట్ ను వినియోగించుకోవాలని సూచించారు. బాపట్ల, చీరాల సమీపంలో ఏర్పాటు చేసిన వి- రిసార్ట్ పర్యాటకులకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పంచుతుందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. వాటర్ స్పోర్ట్స్ కార్యక్రమం ప్రారంభోత్సవంలో తనను భాగస్వామ్యం చేసినందుకు మంత్రి దుర్గేష్ సంతోషం వ్యక్తం చేశారు.త్వరలోనే చీరాల-బాపట్ల మధ్య ఉన్న ప్రాంతాన్ని టూరిజం సర్క్యూట్ గా చేసేందుకు సన్నాహాలు చేస్తామన్నారు. గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగం అడుగంటి పోయిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంలో పర్యాటక రంగం అద్భుతమైన ప్రగతి సాధిస్తుందన్నారు. అందుకు నిదర్శనంగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సూర్యలంక బీచ్ కు రూ.97 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఈ నిధులతో సూర్యలంక బీచ్ లో పర్యావరణ విద్య, పరిశుభ్రత, టాయిలెట్స్, బట్టలు మార్చుకునే గదులు, వ్యర్థాల నిర్వహణకు విధానం తదితర అంశాలకు ప్రాధాన్యతనిస్తామన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూనే పర్యాటకానికి పెద్దపీట వేస్తామన్నారు.తద్వారా చీరాల, బాపట్ల నియోజకవర్గంలో భారీ ఎత్తున ఉపాధి కల్పించనున్నామన్నారు. బాపట్ల, చీరాల ప్రాంతాలు పర్యాటక రంగానికి ఉపయోగపడే ప్రాంతాలని ఇటీవల జరిగిన అసెంబ్లీలో శాసనసభ్యులు నరేంద్ర వర్మ, కొండయ్యలు అడిగారని మంత్రి దుర్గేష్ అన్నారు. వాళ్లు అడిగిన 15 రోజుల్లోనే సూర్యలంక బీచ్ అభివృద్ధికి భారీ ఎత్తున నిధులు రావడం జరిగిందన్నారు. ఇందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయశాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఇతోధికంగా కృషి చేయడం జరిగిందన్నారు.అదే విధంగా తాను పలుమార్లు ఢిల్లీ వెళ్లిన సందర్భంలో బీచ్ అభివృద్ధికి నిధులు మంజూరు



చేయమని కోరడం ..ఇలా సమిష్టి కృషితో బాపట్ల సూర్యలంక బీచ్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్ లకు పెద్దపీట వేస్తున్నామన్నారు. పర్యాటకులు ఏదైనా ఒక ప్రాంత పర్యటనకు వస్తే రెండు మూడు రోజులు గడిపేలా మౌలిక వసతులు కల్పించి, చుట్టూ ఉన్న ప్రాంతాలను సందర్శించేలా సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో టెంపుల్ టూరిజంతో పాటు బీచ్, అగ్రి, మెడికల్, అడ్వెంచర్, స్పోర్ట్స్, వెల్ నెస్ తదితర విభిన్న టూరిజం ప్రక్రియలను ప్రవేశపెడుతున్నామన్నారు. తద్వారా రాష్టానికి ఆదాయంతో పాటు పర్యాటకులకు ఆహ్లాదం కలుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఏ ఇజం ఉండదు టూరిజం మాత్రమే ఉంటున్న సీఎం



ఆలోచనకు కార్యరూపం దాల్చుతామన్నారు.టూరిజం ద్వారా భారీగా ఉద్యోగాల కల్పన చేపడుతామన్నారు. 2014-19లో సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పర్యాటక రంగంలో అద్భుతమైన ప్రగతి సాధించామన్నారు. 2019-24 మధ్యలో పర్యాటక రంగం కుంటుపడిందన్నారు.నాటి పర్యాటక మంత్రి చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత దూషణలకే ప్రాధాన్యమిచ్చారు తప్ప పర్యాటక రంగ ప్రగతిని పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం అనుక్షణం పర్యాటక రంగం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు సూచించనట్లు రాబోయే 4 ఏళ్ల కాలంలో రాష్ట్రంలో 50వేల గదులు ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశ్న నరేంద్రవర్మ, చీరాల ఎమ్మెల్యే కొండయ్య, గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు స్వాములు, బాపట్ల సమన్వయ కర్త శ్రీమన్నారాయణ, వి రిసార్ట్ అధినేత సందీప్, భాస్కర్, కుటుంబీకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం సేవలందిస్తున్న అబ్దుల్ కలాం ఫౌండేషన్



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 28: అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వించనున్నట్లు ఫౌండేషన్ ప్రెసిడెంట్, గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత ఇస్లాం



పేటలో 12 మంది నిరుపేద మహిళలకు ఎంవిరాజుపాలెంలో 12 మందికి నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన శివన్నారాయన పాల్గొని మహిళలకి చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర, పిట్లవానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ (దాదా), జిడుగు రాజేష్ , ఇక్కుర్తి చక్రపాణి, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, కొండపాటురు వీరాంజనేయులు, ఆశీర్వాదం, హైదరాబాద్ సుభాని, షేక్ బహదూర్ బాష, షేక్ హబీబ్, షేక్ ఇబ్రహీం, షేక్ జిలాని, పఠాన్ కరిముల్లా, మహబూబ్ ఖాన్, శ్రీనివాసరెడ్డి, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు అభినందనలు, ప్రశంసాపత్రాలు





రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 28: విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొత్తం 21 మంది పోలీస్ అధికారులు సిబ్బందిని శుక్రవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితుడికి నేరం జరిగిన 9 నెలల లోపే జీవిత ఖైదు జైలు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న ఇంకొల్లు సీఐ రమణయ్య, చిన్నగంజాం ఎస్సై రమేష్, కోర్టు కానిస్టేబుల్ నాగేశ్వరరావు లను, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ హత్య కేసులోని నిందితునికి యావజ్జీవ కరాగర శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు, బాపట్ల రూరల్ కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ శివయ్య లను లోక్ అదాలత్ లో రాజీమార్గంలో ఎక్కువ కేసులు పరిష్కరించిన కర్లపాలెం ఎస్సై రవీంద్ర, అద్దంకి సీఐ సుబ్బరాజు, చీరాల వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు లను, సైబర్ నేరాలను ఛేదించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్ఐ శ్రీకాంత్, చీరాల టూ టౌన్ సిఐ నాగభూషణం, అమర్తలూరు ఎస్సై అమరవర్ధన్, సైబర్ సెల్ మహిళా కానిస్టేబుల్ కీర్తి, ఐటీ కోడ్ మహిళా కానిస్టేబుల్ తబిత, ఐటి కోర్ కానిస్టేబుల్ రామ్మోహన్ రావు లను, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సోషల్ మీడియా సెల్ కానిస్టేబుల్ రాజకుమార్, డిసిఆర్బి కానిస్టేబుల్ సువర్ణరాజు, వెంకటేశ్వర్లు లను, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల సాధికారత మరియు లింగ సమానత్వం చాటే విధంగా వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించిన ఉమెన్ పిఎస్ సిఐ శ్రీనివాసరావు, మహిళా కానిస్టేబుల్ వెన్నెల లను ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ సెల్ సీఐ శ్రీనివాసులు, ఎస్సై శ్రీనివాసరావు లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి స్వయంగా ప్రశంసా పత్రాలు అందజేసినారు.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# వర్షాకాలం ఇసుక కొరత తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 28: రాబోవు వర్షాకాలం దృష్ట్యా ఇసుక రీచ్ లలో ఇసుక నివ్వల పెంపుపై చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఇసుక రీచ్ లో ఉన్న ఇసుక నిలువులపై గనుల శాఖ అధికారులను ఆయన ఆరా తీశారు. గాజులంక-1, జువ్వలపాలెం బీచ్ నుండి ఇసుక తవ్వకాలకు ఇచ్చిన అనుమతులు ముగిసినందున వాటిని రెన్యువల్ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. గాజులంక-1 బీచ్ లో 50% వరకు ఇసుక తవ్వకాలు చేయడమైనదని, జువ్వలపాలెంలో ఎటువంటి తవ్వకాలు జరగలేదని ఆయన అన్నారు. ప్రస్తుతం గాజులంక-2 బీచ్ లో 40 వేల టన్నులు ఇసుక నిలువలు మాత్రమే ఉన్నాయని ఆయన తెలిపారు. జూన్ 15 నుండి అక్టోబర్ మాసం వరకు వర్షాకాలం కారణంగా బీచ్ ల నుండి ఇసుక తవ్వకాలు నిలుపుదల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా జిల్లాలో ఇసుక డిమాండ్ మేరకు ముందుగా మే నెలాఖరు నాటికి ఇసుక నిల్వ చేయా లని ఆయన అధికారులకు సూచించారు. ఓలేరు బీచ్ నుండి ఇసుక తవ్వకాలకు అన్ని అనుమతులు ఉన్నందున ఇసుక తవ్వకాలకు చర్యలు తీసుకోవాలని గనుల శాఖ అధికారిని ఆయన ఆదేశించారు. ఓలేరు బీచ్ లో 74 వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నదని ఆయన తెలిపారు. వాటి తవ్వకాలకు సంబంధించి ఏజెన్సీ ఎన్నికకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితులలో వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇసుకను జిల్లా అవసరాలకు మాత్రమే వాడుకోవాలని, ఇతర జిల్లాలకు తరలించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. గాజులంక -1, జువ్వలపాలెం బీచ్ ల రెన్యువల్ కొరకు సంబంధిత అధికారులతో చర్చించి అనుమతులు పొందాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, ఏడి మైన్స్ రాజేష్ బాబు, జిల్లా రవాణా అధికారి పరంధామ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, ఎస్సీ ఆర్డబ్ల్యూఎస్ అనంతరాజు, రేపల్లె ఆర్డీవో రాజ్యలక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా లో "లా అండ్ ఆర్డర్" పరిరక్షణ పై జిల్లా ఎస్.పి ఫోకస్

**బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కు పాదం**

**కేసులలో పురోగతిని ఎప్పటికప్పుడు సీసీటీఎన్ఎస్ లో పొందుపరచాలి**

**దొంగతనాలు ఇతర ప్రాపర్టీ నేరాలు జరగకుండా రాత్రి వేళలో గస్తీ ముమ్మరం చెయ్యాలి**




రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 28: బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కు పాదం మోపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ అధికారులతో శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలోని సమావేశ హాలులో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సిసిటిఎన్ఎస్ నివేదికను ఆధారం చేసుకొని కేసుల దర్యాప్తు, ఛార్జ్ షీట్ నమోదు, మిస్సింగ్ కేసుల దర్యాప్తు, చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికల పై నిఘా, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, రాత్రి సమయాలలో గస్తీ విధులు, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై తీసుకోవలసిన చర్యలు, శక్తి యాప్ గురించి అవగాహన, పి.జి.ఆర్.ఎస్ అర్జీల విచారణ తదితర విషయాల పై జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలను, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడాన్ని పూర్తిస్థాయిలో కంట్రోల్ చేయాలన్నారు. హైవే ల దగ్గరలో ఉన్న వెంచర్లు, శిథిలావస్థలో, నిరుపయోగంగా ఉన్న భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డ లుగా మారుతున్నా యన్నారు. అటువంటి ప్రదేశాల పై నిఘా ఉంచాలన్నారు. తరచూ ఆ ప్రదేశాలను సందర్శిస్తూ ఉండాలన్నారు. డ్రోన్ ల సహాయంతో నిర్మానుష్య ప్రదేశాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైతే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందో ఆ ప్రదేశాలను గుర్తించి అక్కడ రోడ్డు ప్రమాదాలు తరచూ జరగడానికి గల కారణాలను అధ్యయనం చేయాలన్నారు. అ ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు, బ్లింకింగ్ లైట్స్, జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయడం, చెట్ల పొదలను తొలగించడం వంటి చర్యలతో పాటు ఆ ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమెరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన కూడళ్ళు, దేవాలయాలు, మసీదులు, చర్చిలు, వాణిజ్య దుకాణాలు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆదిలోనే నేరాలను నియంత్రించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కేసులను చేదించడంలో సీసీ కెమెరాలు క్రియాశీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. వాటిని ఉపయోగించి త్వరితగతిన అత్యంత సులువుగా కేసుల దర్యాప్తు నిర్వహించవచ్చునన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. అర్జీలు మరలా మరలా పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పోలీస్ స్టేషన్లకు, పోలీస్ కార్యాలయాలకు వచ్చే అర్జీ దారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యను కూలంకషంగా విని తగిన చర్యలు తీసుకుంటామని భరోసాను వారికి కల్పించాలన్నారు. అర్జీ దారుల పట్ల దురుసుగా ప్రవర్తించినా, దూషించిన ఉపేక్షించబమని హెచ్చరించారు. వేసవి కాలంలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుందన్నారు. దీనికి ప్రధాన కారణం వేసవి సెలవుల్లో చాలామంది విహారయాత్రలకు బంధువుల ఇళ్లకు తీర్థయాత్రలకు వెళుతుంటారన్నారు. ఆ సమయాలలో వారి గృహాలలో దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా వేసవి తాపంతో చాలామంది ఆరుబయట నిద్రిస్తూ ఉంటారన్నారు. ఆ సమయంలో ఇంటికి తాళాలు వేయకుండా ఉండడంతో దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. కనుక పోలీస్ అధికారులు వారి పరిధిలో గస్తీ విధులను ముమ్మరం చేయాలన్నారు. ఎవరైనా అనుమానితులు తారసపడితే వారిని విచారించి మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా వారి వేలిముద్రలు స్కాన్ చేయాలన్నారు. అనుమానితులు ఎక్కడైనా నేరం చేసినట్లు దానిలో వస్తే వారిని అదుపులోకి తీసుకొని విచారించాలన్నారు. చెడు నడత కలిగిన వ్యక్తులు పాత నేరస్తుల పై నిఘా ఉంచాలన్నారు. వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉన్నదని గ్రహిస్తే వెంటనే వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. పాత నేరస్తుల మరలా ఏదైనా నేరానికి పాల్పడితే సంబంధిత పోలీస్ అధికారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా అత్యంత నేర స్వభావం కలిగిన 20 మంది పాత నేరస్తులను గుర్తించడం జరిగిందన్నారు. వారిపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తు వేగవంతంగా నిర్వహించాలన్నారు. కేసుల విచారణలో నైపుణ్యతతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. సమగ్ర దర్యాప్తు నిర్వహించి ముద్దాయిలను అరెస్టు చేయాలన్నారు. కేసులో భౌతిక సాక్షా దారాలను సేకరించి వాటిని నిపుణుల పరిశీలనకు పంపి వారు ఇచ్చే నివేదికను త్వరగా పొంది సంబంధిత కోర్టులో పూర్తి ఆధారాలతో చాట్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసు యొక్క వివరాలను ఎప్పటికప్పుడు సీసీటీఎంఎస్ లో అప్లోడ్ చేయాలన్నారు. వచ్చే నెల నుండి సీసీటీఎన్ఎస్ నివేదిక ఆధారంగానే నేర సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. శక్తి యాప్ గురించి మహిళలకు విద్యార్థినులకు విస్తృత అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. శక్తి యాప్ ఏ విధంగా వినియోగించుకోవాలి, దానిలో నిక్షిప్తం చేయబడిన సమాచారం, యాప్ మహిళలకు ఏ విధంగా ఉపయోగపడుతుంది అను అంశాలను గురించి వారికి వివరించాలన్నారు. సబ్ డివిజన్ లలో ఉన్న శక్తి బృందాలు పాఠశాలలో, కళాశాలలో, వివిధ కార్యాలయాలు, రైల్వే స్టేషన్, బస్టాండ్ లను సందర్శించి యాప్ యొక్క ఆవశ్యకత గురించి మహిళలకు వివరించాలన్నారు. శక్తి యాప్ నుండి పోలీస్ స్టేషన్లకు ఏదైనా సందేశం లేదా కాల్ వస్తే వెంటనే స్పందించి పది నిమిషాల లోపు ఘటనా స్థలానికి చేరుకోవాలన్నారు. శక్తి యాప్, డయల్ 100, 112 కాల్స్ కు త్వరితగతిన స్పందించకుంటే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టిపి.విఠలేశ్వర్, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, చీరాల డిఎస్పి మోయిన్, రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పి విజయ సారథి, ట్రైనీ డిఎస్పి రావూరి అభిషేక్, జిల్లా ఎస్ బి ఇన్స్పెక్టర్ నారాయణ, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ బాల మురళీకృష్ణ జిల్లాలోని ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.




# 1వ తేది జరుగు ముఖ్య మంత్రి సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుడదు...



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 28: రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఏప్రిల్ 1వ తేదీన ముఖ్యమంత్రి పర్యటించనున్న చిన్నగంజాం మండలం మండలం కొత్త గొల్లపాలెం గ్రామంలో జరుగుతున్న ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపు సాయంత్రంలోగా ముఖ్యమంత్రి హెలిప్యాడ్ పనులను పూర్తి చేయాలని ఆర్%డ% బి ఇంజనీర్లకు చెప్పారు. ముఖ్య మంత్రిపాల్గొనే సభా వేదిక వద్ద బ్యారికేడ్ లను ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ముఖ్య మంత్రి పాల్గొనే ప్రజావేదికను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. ప్రజా వేదికను సౌకర్య వంతంగా తయారు చేయాలని ఆయన అన్నారు. ముఖ్య మంత్రి సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి సభకు వచ్చే ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్త కుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ముఖ్య మంత్రి కోసం మరియు ప్రజా ప్రతినిధుల కోసం గ్రీన్ రూమ్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా వేదిక వద్ద 2వేల మంది కూర్చునే విధంగా సీటింగ్ ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. పేదల సేవలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించవలసిందిగా జిల్లారెవెన్యూ అధికారికి చెప్పారు. అధికారులకు అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన సూచించారు.

# మసీదులలో ఉండే ఇమామ్లు, మౌజన్లకు రంజాన్ తోఫా అందించిన వేగేశన




రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 28: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేగేశన ఫౌండేషన్ చైర్మన్, బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వేగేశన ఫౌండేషన్ ద్వారా శుక్రవారం బాపట్ల నియోజకవర్గంలో ఉన్న మసీదులలో ఉండే ఇమామ్ లు, మౌజన్ లకు రంజాన్ తోఫా పంపిణీ చేసి అందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ రంజాన్ పండుగ యొక్క ముఖ్య ఉదేశ్యం లేనివారికి సహాయం చేయడం, శాంతి సౌభ్రాత్వం అందుకే ఆ దేవుడు నాకు ఇచ్చినంతలో ఇలా ముస్లిం సోదరులకు అండగా నిలుస్తుంది అని అన్నారు. మా వేగేశన ఫౌండేషన్ ద్వారా గత తొమ్మిదేళ్ళుగా రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు, ఇమామ్ లు, మౌజన్ లకు రంజాన్ తోఫాలు అందించడంతో పాటు, మసీదు ల అభివృద్ధి కి ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,పిట్టలవాని పాలెం మండల అద్యక్షులు అఫ్జల్,రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి ఫరీద్ మస్తాన్, యూనిట్ ఇన్ ఛార్జ్ ఖాన్, కాలేషా మరియు తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# సూర్యలంక ప్రాంతవాసుల జీవితాల్లో వెలుగు నింపిన నేతలకు పాలాభిషేకం



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 28: బాపట్ల సూర్యలంక సముద్రతీర అభివృద్ధికి బాపట్ల శాసనసభ్యులు వేగేశేన నరేంద్ర వర్మ రాజు కృషి ఫలితంగా సూర్యలంక పర్యాటక అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం 97 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి అక్కడి ప్రాంతవాసుల జీవితాల్లో వెలుగులు నింపిన సందర్భంగా సూర్యలంక సముద్రతీరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్, బాపట్ల శాసనసభ్యులు వేగేశేన నరేంద్ర వర్మ రాజు ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి వారి కృతజ్ఞతలు తెలియజేసిన అడవి గ్రామ పంచాయితీ తెలుగుదేశం , జనసేన , బిజెపి పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు.

# బెట్టింగ్ యాప్ డౌన్ లోడర్లకు ఏపీ సర్కార్ షాక్-మొబైల్ ఫోన్ల బ్లాక్ ?




అమరావతి : దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్న బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై ఏపీ సర్కార్ ఫోకస్ పెట్టింది. బెట్టింగ్ యాప్స్ ను జనం డౌన్ లోడ్ చేసుకోకుండా నిషేధించే పరిస్థితి లేకపోవడంతో దానికి కౌంటర్ ప్లాన్ సిద్ధం చేస్తోంది. ఇందుకోసం ఐటీ శాఖ ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను తయారు చేయిస్తోంది. దీంతో బెట్టింగ్ యాప్స్ డౌన్ లోడ్ చేసుకునే వారి భరతం పట్టేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. దీంతో బెట్టింగ్ యాప్స్ డౌన్ లోడ్ చేసుకోవాలంటేనే భయపడే పరిస్థితి తీసుకురానుంది.రాష్ట్రంలో బెట్టింగ్ యాప్స్ పై నిషేధం ఉన్నా చాలా మంది ఇప్పటికీ డౌన్ లోడ్ చేసుకుని బెట్టింగ్ కు పాల్పడుతూనే ఉన్నారు. వీటికి అడ్డుకట్ట వేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఏదో విధంగా ఇలా బెట్టింగ్ యాప్స్ డౌన్ లోడ్ చేసుకునే వారికి చెక్ పెట్టేందుకు కొత్త ప్లాన్ సిద్ధం చేసింది. ఐటీ శాఖ సహాయంలో కొత్త సాఫ్ట్ వేర్ ను తయారు చేయించి బెట్టింగ్ యాప్ డౌన్ లోడ్ చేసుకోగానే సదరు ఫోన్ సమాచారం తమకు వచ్చేలా చేయబోతోంది.సైబర్ విభాగం ద్వారా లభించిన ఈ బెట్టింగ్ యాప్ డౌన్ లోడ్ మొబైల్ సమాచారం ఆధారంగా సదరు మొబైల్ ఫోన్ ను బ్లాక్ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. వీలైనంత త్వరగా ఈ సాఫ్ట్ వేర్ తయారు చేసి ఇమ్మని హోంశాఖ ఐటీ శాఖను కోరినట్లు తెలుస్తోంది. దీంతో ఐటీ శాఖ ఈ సాఫ్ట్ వేర్ తయారీ కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఇది పూర్తి కాగానే సదరు సాఫ్ట్ వేర్ ను హోంశాఖకు అందిస్తుంది. దీని సాయంతో బెట్టింగ్ యాప్స్ డౌన్ లోడర్ల భరతం పట్టబోతున్నారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్ ప్రమోటర్లపై తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఏపీ సర్కార్ కూడా తదుపరి చర్యలపై దృష్టిసారిస్తోంది.

# సీపీఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం భారీ బొనాంజ..!



అమరావతి : ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిల చెల్లింపుల పైన వరుస నిర్ణయాలు తీసుకుంటున్న ప్రభుత్వం తాజాగా సీపీఎస్ ఉద్యోగుల విషయంలో గుడ్ న్యూస్ చెప్పింది. ఒకేసారి సీపీఎస్ ఉద్యోగుల ప్రాన్ ఖాతాల్లోకి ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాండ్ బకాయిలు రూ.2,300 కోట్లు చెల్లింపులకు ఆమోదం తెలిపింది. సీపీఎస్ ఉద్యోగులకు కూటమి నేతలు పాత పెన్షన్ విధానం పైన ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఉద్యోగుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.ఏపీ ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల విడుదల చేసింది. ఉద్యోగులకు చెల్లించా ల్సిన బకాయిలు సుమారు రూ. 6,200 కోట్లు తాజాగా విడుదల చేసారు. సీపీఎస్, జీపీఎఫ్, ఏపీజీఏఐ కింద ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ రూ.6,200 కోట్లు విడుదల చేసింది. కాగా జనవరిలోనూ రూ.1,033 కోట్ల బకాయిలను ప్రభుత్వ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం చెల్లించింది. ఇప్పుడు తాజాగా సీపీఎస్ ఉద్యోగుల విషయంలోనూ కీలక నిర్ణయం తీసుకుంది. ఒకేసారి సీపీఎస్ ఉద్యోగుల ప్రాన్ ఖాతాల్లోకి ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాండ్ బకాయిలు రూ.2,300 కోట్లు చెల్లించేసింది. గత ప్రభుత్వం బకాయిపెట్టిన 5 నెలల సొమ్ముతోపాటు, కూటమి సర్కార్ వచ్చిన తర్వాత 9 నెలల మ్యాచింగ్ గ్రాంట్‌ను ఒకేసారి చెల్లించింది.సీపీఎస్ ఉద్యోగులకు ఫిబ్రవరి వరకు మ్యాచింగ్ గ్రాంట్ ప్రాన్ ఖాతాల్లో జమయిందని మెయిల్స్ రావడంతో సీపీఎస్ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమకు ఎప్పుడూ 12 నెలల మ్యాచింగ్ గ్రాంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండేవని చెప్పుకొచ్చారు. ఇప్పుడు నాలుగు లక్షల సీపీఎస్ ఉద్యోగులకు సంబంధించి మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయటం మేలు చేస్తుందని చెబుతున్నారు. త్వరలోనే డీఏ బకాయిలు చెల్లిస్తారని ఉద్యోగ సంఘాల నేతలు ఆశాభావం వ్యక్తం చేసారు. కాగా, సీపీఎస్ విధానంలో పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతున్నారు. ఎన్నికల సమయంలో ఈ అంశం పైన పరిశీలన చేసి నిర్ణయం తీసుకుంటామని కూటమి నేతలు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. దీంతో, ప్రభుత్వ నిర్ణయం పైన సీపీఎస్ ఉద్యోగులు ఆశతో ఉన్నారు.

# వైసీపీ దూకుడుకు వైజాగ్‌లో బ్రేక్ ? కూటమి తాజా ప్లాన్..!




విశాఖపట్నం: ఏపీలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించినా రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థలపై ఇంకా వైసీపీ పట్టు కొనసాగుతూనే ఉంది. మెజార్టీ స్థానిక సంస్థల్లో పీఠాలు ఇంకా వైసీపీ చేతుల్లోనే ఉన్నాయి. దీంతో వీటిని చేజిక్కించుకునేందుకు కూటమి పార్టీలు తీవ్ర ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. అయితే వాటిని అడ్డుకునేందుకు వైసీపీ కౌంటర్ ప్లాన్లు కూడా వేస్తోంది. దీని ఫలితమే తాజాగా వెలువడిన కడప జడ్పీ సహా కొన్ని స్థానిక సంస్థల ఫలితాల్లో వైసీపీ హవా. దీంతో కీలకమైన విశాఖ కార్పోరేషన్ లో వైసీపీకి అవకాశం ఇవ్వకుండా కూటమి ఎత్తులు వేస్తోంది.గ్రేటర్ విశాఖ కార్పోరేషన్ లో వైసీపీ హవాకు చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ ప్రయత్నాలు చేస్తోంది. అయితే స్థానిక సంస్థల్లో నాలుగేళ్ల పాటు అవిశ్వాస తీర్మానం పెట్టకుండా నిషేధం ఉండటంతో చేసేదేమీ లేక తెరవెనుక ప్రయత్నాలు చేసింది. తాజాగా ఆ నిషేధం గడువు పూర్తి కావడంతో జీవీఎంసీ మేయర్ పీఠంపై కన్నేసిన కూటమి పార్టీలు వైసీపీ నుంచి కార్పోరేటర్ల ఫిరాయింపుల్ని ప్రోత్సహించడం మొదలుపెట్టేశాయి.దీంతో అప్రమత్తమైన వైసీపీ తమ కార్పోరేటర్లను హైదరాబాద్, బెంగళూరు క్యాంప్ లకు తరలించేసింది. అక్కడా సేఫ్ కాదనుకుంటే వారిని మలేషియాకు కూడా తరలించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కడప జడ్పీ సహా పలు చోట్ల ఇలాంటి క్యాంప్ రాజకీయాలతోనే పీఠాలు కాపాడుకున్న వైసీపీ ఇప్పుడు అదే ప్రయోగం విశాఖలోనూ రిపీట్ చేస్తోంది. దీంతో కూటమి పార్టీలు వైసీపీకి కౌంటర్ ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి.విశాఖ కార్పోరేషన్ లో అవిశ్వాసం లెక్కలపై కూటమి అలర్ట్ అయింది. కూటమికి అనుకూలంగా ఉన్న కార్పోరేటర్ల పాస్ పోర్టులు ఇప్పటికే ఆయా పార్టీలు సేకరించినట్లు తెలుస్తోంది. కార్పోరేటర్లు మలేషియా లేదా మరో దేశంలో క్యాంప్ పెడతారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే వైసీపీ కార్పోరేటర్లు బెంగళూరులో మకాం వేసినట్లు తెలుస్తోంది. దీంతో మిగిలిన వారిని తమవైపు తిప్పుకోవడం, కాపాడుకోవడంపై కూటమి ఫోకస్ పెడుతోంది.

# నేరుగా శ్రీవారి దర్శనం, శ్రీకాళహస్తి - ఐఆర్‌సీటీసీ స్పెషల్ ప్యాకేజీ..!




అమరావతి : శ్రీవారి భక్తులకు అరుదైన అవకాశం. ముందస్తు బుకింగ్ లేకుండానే తిరుమలలో శ్రీవారి దర్శనం తో పాటుగా సమీపంలోని ప్రముఖ ఆలయాల సందర్శనకు వీలుగా కొత్త టూర్ ప్యాకేజీని బక్తుల కోసం ప్రకటించారు. హైదరాబాద్ నుంచి తిరుమల కు ఈ ప్యాకేజీ మూడు రోజుల పాటు కొనసాగేలా ప్లాన్ చేసారు. కాళహస్తి, తిరుచానూరు అమ్మవారిని దర్శించుకునేలా టూర్ ప్యాకేజీ ఖరారు చేసారు. ఈ ప్యాకేజీ వివరాలను అధికారులు వెల్లడించారు.

శ్రీవారి దర్శనం : తిరుమల శ్రీవారి భక్తుల కోసం ఐఆర్‌సీటీసీ స్పెషల్ ప్యాకేజీ ప్రకటించింది. "తిరుపతి బై వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్" రైలు ప్యాకేజీ ద్వారా మొత్తం మూడు రాత్రులు, రెండు పగళ్లు ఈ యాత్ర కొనసాగేలా ప్లాన్ చేసారు. ఎలాంటి ముందస్తు ఏర్పాట్లు లేకుండానే భక్తులు శ్రీవారి దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గురు, శుక్రవారాలు మినహా ప్రతి రోజూ ఈ ప్యాకేజీ బుక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. టూర్ లో తొలి రోజు ప్రత్యేక రైలు కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ (ట్రైన్ నెంబర్ 12797) రాత్రి 8:05 గంటలకు తిరుపతి బయల్దేరుతుంది. రాత్రంతా ప్రయాణించి తెల్లవారుజామున తిరుపతి చేరుకుంటారు.

మూడు రోజుల టూర్ : రెండో రోజులో భాగంగా ఉదయం 07:05 గంటలకు తిరుపతి చేరుకున్నాక హోటల్‌కి తీసుకెళ్తా రు. చెకిన్, ఫ్రెషప్ అయిన తర్వాత తిరుచానూరు పద్మావతి ఆలయాన్ని దర్శించుకుంటారు. మధ్యాహ్నం లోగా అమ్మవారిని దర్శించుకున్నాక శ్రీకాళహస్తికి వెళ్తారు. శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకుని తిరిగి తిరుపతికి వచ్చి హోటల్‌లో రాత్రి బస ఉంటుంది. మూడో రోజు తెల్లవారు జామునే హోటల్ నుంచి బయల్దేరి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లాలి. ఉచిత దర్శనం క్యూలైన్ ద్వారా వెళ్లి స్వామి వారిని దర్శించుకున్న తర్వాత తిరిగి తిరుపతిలోని హోటల్‌కు చేరుకోవాలి. సాయంత్రం హోటల్ చెకౌట్ చేసి తిరుపతి రైల్వే స్టేషన్‌కు చేరుకోవాల్సి ఉంటుంది.

29న ప్రారంభం : గంటలకు వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ ట్రైన్ (12798) ద్వారా తిరిగి హైదరాబాద్ బయల్దేరుతారు. ఇక, రాత్రంతా ప్రయాణం చేసి ఉదయం 06:20 గంటలకు కాచిగూడ రైల్వే స్టేషన్‌కు చేరుకోవడంతో తిరుపతి టూర్ ముగుస్తుంది. కంఫర్ట్ క్లాస్ సింగిల్ షేరింగ్ - రూ. 13,810, డబుల్ షేరిం గ్ - రూ. 10,720, ట్రిపుల్ షేరింగ్ - రూ. 8,940 గా ఖరారు చేసారు. స్లీపర్ క్లాస్ లో సింగిల్ షేరింగ్ - రూ. 12,030, డబుల్ షేరింగ్ - రూ. 8,940, ట్రిపుల్ షేరింగ్ - రూ. 7,170 గా ప్యాకేజీ ధరలు నిర్ధారించారు. ఈ టూర్ మార్చి 29వ తేదీన ప్రారంభం కానుంది.

# ఏపీలో బీజేపీ మార్క్ రాజకీయం - కీలక పరిణామాలు..!



అమరావతి :ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. ఏపీలో కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీలు భాగస్వాములుగా ఉన్నాయి. మిత్రపక్షాలుగా ఉంటూనే సొంతంగా ఎదగాలని భావిస్తున్నాయి. ఇదే క్రమంలో ఆసక్తి కర సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. దక్షిణాదిన బలోపేతం పైన బీజేపీ ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. తెలుగు రాష్ట్రాల్లో సొంతంగా బలం పెంచుకోవటానికి ఈ సమయమే సరైనదిగా భావిస్తోంది. అందులో భాగంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. తాజాగా ఏపీ బీజేపీ నేతలు ప్రధానితో భేటీ అయ్యారు. బీజేపీ కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది.

కీలక పరిణామాలు : ఏపీలో బీజేపీ కొత్త కార్యాచరణ సిద్దం చేస్తోంది. కూటమిలో భాగస్వామిగా ఉంటూనే సొంతంగా ఎదిగేలా కార్యాచరణ ఉండాలని రాష్ట్ర పార్టీ నేతలకు నాయకత్వం స్పష్టం చేసింది. మిత్రపక్ష పార్టీలతో సయోధ్యతో వ్యవహరిస్తూనే.. పార్టీ బలం పెంచుకునే ఏ అవకాశం వదులుకోవద్దని పార్టీ నాయకత్వం తేల్చి చెప్పింది. తాజాగా పార్టీ నేతలు ప్రధాని మోదీతో సమావేశం అయ్యారు. రాష్ట్రం లో కూటమి ప్రభుత్వంలో తీసుకుంటున్న నిర్ణయాలు.. తాజా రాజకీయ పరిణామాల పైన ప్రధానికి వివరించారు. ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయం పైన ప్రజల్లో సానుకూలత కనిపిస్తోందని ఏపీ నేతలు చెప్పుకొచ్చారు. ఏపీకి అందిస్తున్న సాయం పైన ప్రధానికి ధన్యవాదాలు చెప్పారు.

బీజేపీ వ్యూహాలు : ఏపీలో బీజేపీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది. అయితే, వచ్చే ఎన్నికల నాటికి రాజకీయ సమీకరణాలు ఎలా ఉన్నా.. తమ బలం కోల్పోకూడదని రాష్ట్ర నేతలకు క్లారిటీ ఇస్తోంది. ఏపీ నుంచి రాజ్యసభ, ఎమ్మెల్సీ స్థానాల్లో మిత్రపక్ష పార్టీలతో పట్టు బట్టి సాధిస్తోంది. రాజ్యసభ లో ఇప్పటికే ఏపీ నుంచి ఒక సీటు దక్కించుకోగా.. తాజాగా చివరి నిమిషంలో వ్యూహాత్మకంగా వ్యవహ రించిన బీజేపీ నేతలు ఎమ్మెల్సీ సీటు సొంతం చేసుకున్నారు. వైసీపీకి చెందిన రాజ్యసభ ఎంపీ సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానం సైతం తమకే ఇవ్వాలంటూ బీజేపీ ఇప్పటికే కూటమి మిత్రపక్ష పార్టీలకు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్ష పదవి పైన మంత్రాంగం చేస్తోంది.

భవిష్యత్ రాజకీయం : ఏపీ బీజేపీ అధ్యక్షురాలుగా ఉన్న పురందేశ్వరి స్థానంలో కొత్త చీఫ్ నియామకం పైన బీజేపీ నేతలు ఇప్పటికే అభిప్రాయ సేకరణ చేసారు. అందులో భాగంగా సామాజిక సమీకరణాల పైన ప్రత్యేకంగా చర్చ జరిగింది. రాయలసీమ ప్రాంతానికి చెందిన రెడ్డి వర్గం కు ఈ సారి పదవి ఇవ్వాలని తొలుత భావించారు. అయితే, బీసీ నేతకు ఇవ్వాల్సిన అవసరం గురించి చర్చ మొదలైంది. బీసీ కార్డుతో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా బలోపేతం కావటం పైన బీజేపీ నాయకత్వం ఆలోచన చేస్తోంది. ఇదే సమయంలో ఎస్సీ వర్గీకరణ పైన సానుకూలంగా నిర్ణయం తీసుకోవటంతో.. బీసీ కార్డు తమ భవిష్యత్ రాజకీయ ఎదుగుదలకు మేలు చేస్తుందని అంచనా వేస్తున్నారు. దీంతో, వచ్చే వారం బీజేపీ కొత్త అధ్యక్షుడిని ప్రకటించేలా రంగం సిద్దం అవుతోంది. దీంతో.. రానున్న రోజుల్లో బీజేపీ తీసుకునే నిర్ణయాల పైన ఆసక్తి కనిపిస్తోంది.

# The spiritual marvel of Maha Kumbh

